# అన్యోన్యాశ్రయమైన సంబంధాలు

## Interdependent Realationships

*పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి; వేసిన యెడల అవి యొకవేళ వాటిని కాళ్లతో త్రొక్కి మీ మీద పడి మిమ్మును చీల్చి వేయును. మత్తయి 7:6.*

## ఉపోద్ఘాతం

మనం ఏమి చేయాల్సి వుందో ప్రతి ఒక్కరికి తెలుసు, కాని మనం ఎల్లప్పుడూ దానిని చేయము అనే విషయాన్ని గూర్చి ఇది యేసు ఇస్తున్న మరొక ఆజ్ఞయై ఉంది. ప్రతిఫలంగా, ఈ పాఠంలో క్రైస్తవులు పాపంలో ఎందుకు పడుతున్నారో గ్రహించటానికి ప్రయత్నిద్దాం. సాతాను రాజ్యంలో జీవిస్తున్న ప్రజలతో సాంఘికంగా అంగీకరించబడే నిమిత్తం దేవుని రాజ్యం యొక్క జీవిత సూత్రాల విలువలను క్రైస్తవులు వదిలి వేసినప్పుడు యేసు గుర్తించిన పాపం జరుగుతుంది. సాంఘిక అంగీకరణ కొరకైన మానవాళి అవసరత దేవుని చేత ఇవ్వబడిన అవసరత. ఏదెను తోటలో దేవునితో ఉన్న నిబంధనను మానవాళి అతిక్రమించి తెలుసుకునే సామర్థ్యతను పొందారు. మనం"ఎరిగిన స్థాయిలో" (awareness state) మనకు సహాయం చేయడానికి దేవుడు యేసును పంపాడు. మన స్వాభావిక అవసరతల సంతృప్తిని ఎలా పొందాలో దానిని గూర్చి మనం ఎరిగిన దానిని పెంపొందించుకోవడానికి ఆయన బోధ మనకు అవసరమైవుంది. అయిననూ, ఆదాము నిబంధనను అతిక్రమించి నందువలననూ మరియు దేవుని బిడ్డలుగా అభివృద్ధి చెందుటకు దేవుడు మానవాళికిచ్చిన అవకాశం ఎంచుకునే ఆధిక్యతవలననూ, మనం పొందిన **తెలివిసామర్థ్యత** -దేవుని నుండి జ్ఞానాన్ని కోరుతుంది. ఆదాముకు మానవాళి యొక్క సంబంధం అనేది మన మానసిక సముదాయంలో మంచి చెడుల తెలివిని ఒక భాగంగా ప్రజలందరూ ఎలా కలిగి యున్నారో తెలియజేస్తుంది (ఆది. 3:22). "ఆదామునందు" పరిపక్వతగల వ్యక్తి సందర్భంలో అపొస్తలుడైన పౌలు చెప్పాడు:

*నేను చేయగోరు మేలు చేయక చేయగోరని కీడు చేయుచున్నాను. నేను కోరని దానిని చేసినయెడల, దానిని చేయునది నాయందు నివసించు పాపమే గాని యికను నేను కాదు. రోమా 7:19, 20.*

"పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి" అని యేసు చెప్పినప్పుడు బహుశ తన మనస్సులో శిష్యులలో ఒకడైన పేతురు బొంకిన విషయాన్ని కలిగియుండలేదు. పేతురు మనస్సులో, మనసాక్షిలో మరియు హృదయంలో "త్రొక్కడం మరియు చీల్చడం" అనేది జరిగిందని మనం భావిస్తున్నాము. "పందుల ఉగ్రత"ను అతడు తప్పించు కోవడానికి తన ముత్యాలను అతడు వదిలివేసిన తర్వాత ఇది జరిగింది (లూకా 22:62). పేతురు పాపం చేయాలని కోరుకోలేదు మరియు పాపం చేయాలని పథకం కూడా వేయలేదు, కాని అతడు పాపం చేసాడు (లూకా 22:33).

యాకోబు మరియు ఇతర యూదా క్రైస్తవులు అంతియొకయకు వచ్చిన తర్వాత అన్యులతో కలిసి పేతురు తినుటకు తిరస్కరించింది మన వాక్య భాగంలో యేసు సూత్రంతో ఏకీభవించవచ్చు (గలతీ. 2:11-14). సూత్రం ఏమిటంటే: ప్రమాణముల (standards) తో జీవించని ప్రజల నుండి సాంఘిక అంగీకరణను పొందడానికి ప్రజలు తమ ప్రమాణములను తగ్గించుకున్నప్పుడు వారు త్రొక్కబడతారు. వారు వెదికింది పొందడానికి బదులు-స్నేహితులను పొందడానికి బదులు, వారు భ్రమతో చెదరగొట్టబడిన (disillusioned) వారుగా మారతారు. వారి స్నేహపూర్వక ఉద్రేకాలు త్రొక్కబడతాయి. తప్పిపోయిన కుమారుడు అనే ఉపమానం ఒక మంచి ఉదాహరణ. ఈ వృత్తాంతానికి ఒక సంతోషకరమైన ముగింపు ఉంది, కాని చాలా మందికి ఉండదు. ఆ పాఠం యొక్క సారాంశం ఏమిటంటే -మనం పశ్చాత్తాపపడి క్షమాపణ అడిగి మరియు పరిశుద్ధత స్థాయికి తిరిగిరావడానికి మన ప్రేమగల పరలోకపు తండ్రి మన కోసం ఎల్లప్పుడూ ఎలా వేచియుంటున్నాడో తెలియజేయటమైవుంది (లూకా 15:11-32).

యేసు యొక్క ప్రతి శిష్యుడు బైబిలును నేర్చుకునే ఒక విద్యార్థియై వున్నాడు. శిష్యులనే వారు నేర్చుకునేవారైవున్నారు. అదే సమయంలో బైబిలును నేర్చుకునే ప్రతివ్యక్తి ఒక వ్యాఖ్యానకర్తయై వున్నాడు. ఎప్పుడైతే వ్యాఖ్యాన కర్తలు ఒక లేఖన భాగాన్ని సాహిత్యపరమైన విశ్లేషణ చేస్తారో అప్పుడు మన మనస్సులలో ముందుగా ఉండాల్సిన ఒక ప్రశ్న -ఈ లేఖనంలో ఇక్కడ వ్రాయబడిన దానిని గూర్చి గ్రంథకర్త ఎందుకు చెప్పాడు? మరియు తర్వాత, ఈ భాగం లేక ఈ బోధ గ్రంథమంతటిలో లేదా పత్రిక అంతటిలో ఎలా పనిచేస్తుంది? ఒక వాక్య భాగం గ్రంథనిర్మాణంలో పెట్టబడినప్పుడు, అది ఒక్కటే అరుదుగా నిలబడుతుందా? "ఆదామునందు, క్రీస్తునందు" ఉన్న మనల్ని మనం అర్థం చేసుకొనుటకు క్రైస్తవులుగా మనం వెదకుచున్న లేఖన భాగాన్ని గూర్చి మనం ధ్యానించటానికి (contemplate) అవసరమైన ప్రశ్నలు ఇవే. 1 కొరింథీ. 15:22.

## పాఠం

సాధారణంగా, ఒక లేఖన భాగం గాని ఒక వాక్య భాగం గాని ముందు చెప్పబడిన దానికి మరియు తర్వాత చెప్పబడిన దానికి సంబంధించినదై వుంటుంది. మన వాక్య భాగంలో ఉన్న పరిస్థితి ఇదే గనుక అయితే, తీర్పు తీర్చే భయంకర అలవాటును గూర్చిన మన అభ్యాసం కొనసాగబడగలదు. ఒకవేళ యేసు మన వాక్య భాగాన్ని తీర్పు తీర్చుటను గూర్చిన ఆయన పాఠానికి చేర్చుచున్నట్లయితే, ఇతరులకు తీర్పు తీర్చు క్రైస్తవులు తమ "ముత్యములను పందుల" యెదుట చల్లుటకు కూడా అలవాటు పడినవారుగా ఉండవచ్చని మనం ఒక ముగింపును కలిగి యుండవచ్చు. ప్రశ్న ఏమిటంటే యేసు పోలికలో "ముత్యములు" అనేవి వేటిని ప్రతిబింబించాయి? పరిశుద్ధమైన దానితో ఒక సమాన పోలికెలో ఆయన ముత్యములనే మాటను వాడి యుండగా, క్రైస్తవులు కాని వ్యక్తులతో ఒక అపరిశుద్ధమైన సంబంధంలోనికి క్రైస్తవుడు ప్రవేశించే అనుకూలతను

గూర్చి ఆయన మాట్లాడుతున్నాడని మనం అర్థం చేసుకుంటాము. క్రైస్తవులు కాని పరిపక్వత చెందిన ప్రజలు యేసు పోలికలో కుక్కలు మరియు పందులు. వాస్తవానికి, దేవుడు వారికి తెలుసని వారు చెప్పవచ్చు కాని పౌలు తీతుకు చెప్పినట్లుగా:

> *పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు; వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడియున్నది. దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునై యుండి తమ క్రియల వలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. తీతు 1:15,16.*

తమ పరిశుద్ధతను మరియు తమ ముత్యములను వదిలివేసిన క్రైతు ప్రజలను గూర్చి పౌలు వివరించాడు. ఇది వారి మనస్సులు మరియు మనస్సాక్షి పరిపక్వత చెందుచున్న కాలంలో అంటే వారి కౌమారపు సంవత్సరాలలో జరిగియుండగలదు. పిల్లలు పరిశుద్ధులైయున్నారు. వారు "గొప్ప వెల గల ముత్యము"ను ఆనందిస్తారు, వారు దేవుని రాజ్యానికి సంబంధించినవారు (లూకా 18:15-17; మత్తయి 13:45, 46). అయిననూ, కౌమారపు దశ గల సంవత్సరాలలో వారు మనస్సులోను మరియు మనస్సాక్షిలోను పరిపక్వత చెందుతారు. ప్రజలు పాపులుగా మారి తమ పూర్వ స్థితి నుండి వేరుచేయబడిన వారుగా మారతారు (రోమా 5:12). వారు ఆదామునకు సంబంధించిన వారు గనుక వారు పోగొట్టుకొన్న దానిని తిరిగి పొందే నిమిత్తం వారంతా తిరిగి జన్మించాలని, మారుమనస్సు పొందాలని దేవుడు ఏర్పాటు చేసాడు (యోహాను 1:12,13; అపొ. కార్య. 17:26-28). దేవుడు తమకు తెలుసని చెప్పుకున్న క్రైతు ప్రజలు తిరిగి జన్మించియుండవచ్చు; అయినా, పౌలు తీతుకు వ్రాసిన సమయంలో వారు "కృప నుండి పతనమయ్యారు."

సభ్యత నిమిత్తం పందులు మరియు కుక్కలు అనే పదాలను, పోలిక సందర్భంలో యేసు వాడెనని మన మనస్సులో తప్పక గుర్తు పెట్టుకోవాలి. ఈ సందర్భంలో పోలిక (analogy) అంటే కొన్ని నిర్దిష్టమైన సంగతులు మరియు అటువంటివి కాని సంగతుల మధ్య ఒక సాదృశ్యము (resemblance). యేసు, ప్రజల్ని జంతువులుగా ఎన్నడూ పరిగణించలేదు మరియు సూచించలేదు. అయిననూ, దేవుని రాజ్య పౌరులెవరో మరియు సాతాను రాజ్యంలో ఉన్నవారెవరో దానిని గూర్చిన ఆయన ఆలోచనను మనం అనుసరించడమనేది చాలా ప్రాముఖ్యమైనది (అపొ. కార్య. 26:18). మనం చీకటి మరియు వెలుగుతో ప్రారంభించగలము (యోహాను 3:20, 21): విడుదల మరియు బానిసత్వపు కాడి (గలతీ. 5:1): జీవము మరియు మరణము (యోహాను 5:24): దేవుని ఆత్మ మరియు క్రీస్తు విరోధి ఆత్మ: సత్యమైన ఆత్మ మరియు అబద్ధమాడువారి ఆత్మ (1 యోహాను 4:2,3,6). తర్వాత నిబంధనను పాటించేవారు మరియు నిబంధనను అతిక్రమించేవారు; లేదంటే, కరుణాపాత్ర ఘటములుగా మరియు ఉగ్రతాపాత్ర ఘటములుగా గుర్తించబడ్డవారు (రోమా 9:22-24). అలాగే సంఘం యొక్క లోపటి వారు మరియు వెలుపటి వారు ఉన్నారు (1 కొరింథీ. 5:12). ఆత్మ మూలంగా జీవించువారు మరియు తమకు తామే ఆత్మఫలమైయున్నవారు ఉన్నారు. మిగిలిన ఇతర ప్రజలు తమకు తామే పాపపు స్వభావ ఫలితమై వున్నారు గనుక వారు దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోరు (గలతీ. 5:16-26).

దయచేసి గమనించండి, యేసు ఆలోచనలలో గాని బోధలలో గాని ఎక్కడా వ్యతిరేక ప్రదేశాలు లేవు. మధ్యస్థం (in-between) అనేది ఆయన మనస్సు నందు ఉనికిలో లేదు. ఆయన కేవలం ఒక ఇరుకు మార్గం మరియు ఒక విశాల ద్వారాన్ని గూర్చి మాత్రమే మాట్లాడాడు (మత్తయి 7:13, 14). ఆయన ఫలమును మంచిగా గాని చెడుగా గాని గుర్తించాడు, కాని మధ్యస్థంగా ఆయన ఏమీ చెప్పలేదు. కొండ మీద ప్రసంగములో ఆయన చివరి అంశమేమిటంటే ప్రజలు ఎదుర్కొనే తుఫానులలో వారు నిలబడతారు లేదా పడిపోతారు. ఇది అయితే ఒకటి లేదా మరొకటి. నిలబడటం లేదా పడిపోవటం తప్ప ఎవరూ "అనుకోవడం" అనేది ఉండదు. "వ్రేలాడుతూ" ఉండటమనేది యేసు ఆలోచనా ప్రక్రియలో మూడో కోణం కాదు. హెబ్రీ పత్రిక యొక్క ఉద్దేశమేమిటంటే "కొట్టుకొనిపోవు" ప్రమాదంలో ఉన్న క్రైస్తవులను హెచ్చరించడమే. హెబ్రీ. 2:1. వారు "నిశ్చయతతో కృపా సింహాసనమును సమీపించ వలసియున్నది." హెబ్రీ. 4:16. ఈ హెబ్రీ సహోదరులకు చివరిగా ఇవ్వబడిన హెచ్చరిక ఏమిటంటే -దేవుని చిత్తమును జరిగించుము.

> *కాబట్టి మీ ధైర్యమును విడిచి పెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది. హెబ్రీ. 10:35, 36.*

దేవుని ప్రజలైన వారి మధ్య మరియు ఆయన ప్రజలు కాని వారి మధ్య దేవుడు ఎల్లప్పుడూ ఒక స్పష్టమైన గీతను ఉంచుతున్నాడు. జలప్రళయ సమయంలో నోవహు ఓడలో ఎనిమిది ప్రాణులున్నారు. బయట ఉన్న అనేక మంది జనసమూహాలు చనిపోయారు. ఓడ లైఫ్ బోట్స్ (ప్రమాదం జరిగితే ఉపయోగపడే చిన్న పడవలు) ను తీసుకుని వెళ్ల లేదు; ప్రతిఫలంగా, వారి రక్షణ అనేది వారు లోపల ఉండే దానిపై ఆధారపడి ఉంది. దేవుడు లేని అన్యజనాంగమైన ప్రజలు నమ్మకస్థుడైన అబ్రాహాముతో ఆశీర్వదించబడ్డారు (ఎఫెసీ. 2:11-13). ఇసుకలో దేవుని గీతను ఇంకా మరింత స్పష్టంగా వివరించేలా యేసు వచ్చాడు. క్రైస్తవులు -అయితే లోకానికి ఉప్పయి ఉండాలి లేకపోతే దేనికీ పనికి రారు. అయినప్పటికిని, మనం పశ్చాత్తాపపడగలము లేదంటే మనం "ఏశావు స్థాయి"కి పడిపోతాము. హెబ్రీ. 6:4-6; 12:16, 17. మనం ఇతరులకు తీర్పు తీర్చడాన్ని ఆపివేయాలి. మరియు వారి జీవితాలలో నుండి "నలుసులు" తొలగింప బడేలా మనం వారికి వెలుగైయుండాలి.

మన మనస్సులో ఈ విధమైన ఆలోచనలను కలిగి, సాతాను శక్తులకు క్రైస్తవులు ఎందుకు అప్పగించుకుంటున్నారో ఆలోచిద్దాం. 1వ భాగం, ఒకటో పాఠంలో నుండి సంగ్రహించిన భాగం ఈ క్రింద ఉంది:

ఎ. *మొదటిగా, నూతనంగా పుట్టిన ప్రతి శిశువు యొక్క సృష్టి నిమిత్తం దేవుని రూప కల్పనను గూర్చి మనం తెలుసుకున్నవారమై వుండాలి. ప్రతి మనుష్యుని ఆత్మ దేవుని నుండి వచ్చెను మరియు వారి శరీరాలు భూమి నుండి వచ్చాయి (ఆది. 2:7; ప్రసంగి 12:7; అపో. కార్య. 17:26). ఆత్మకును శరీరానికిని సామర్థ్యాలు మరియు అవసరతలు అనేవి స్వాభావిక లక్షణాలుగా చేర్చబడ్డాయి. ఇవన్నియు ప్రజలలో అనేక రకాల వ్యక్తిత్వాలను, గుణలక్షణాలను ప్రభావితం చేస్తాయి. ఈ క్రింద ఉన్న విషయాలు క్రొత్తగా జన్మించిన శిశువుతో పాటు వస్తాయి:*

1. *విభిన్నమైన బుద్ధి. ప్రతి కోణంలో సమానంగా మనం సృష్టించబడి ఉండవచ్చు లేదా లేకపోవచ్చు. ప్రజలు వివిధ రకాలైన బుద్ధిని కలిగియున్నారని మనకు తెలుసు.*
2. *భౌతిక లక్షణాలు స్వాభావికమైనవి: రంగు, రూపం, తలకట్టు మరియు వగైరా.*
3. *ఆహారం, భద్రత, లైంగిక వాంఛ, సాంఘీక అంగీకారం, సాధించుట మరియు మహిమ కొరకైన మన అవసరతలు గాని అక్కరలు గాని మనలోనే నిర్మిత మయ్యాయి. మనం వీటిని నేర్చుకోవాల్సిన అవసరత లేదు. ప్రతి ఒక్కరూ వీటితో పాటే జన్మించారు.*
4. *ఒక శిశువు ఆయా సామర్థ్యాలతో జన్మించును. ఎన్నుకోవడానికి, ఊహించు కోవడానికి మరియు క్రియ చేయడానికి వారు సామర్థ్యాన్ని, స్వేచ్ఛను కలిగియున్నారు. వారు పరిపక్వత చెందినప్పుడు వారి మనస్సాక్షి పని చేస్తుంద నుటకు ఆధారం వుంది. తమ్మును తాము పరీక్షించుకోవడానికి దేవుని చేత ఇవ్వబడిన సామర్థ్యాన్ని వారు కలిగియున్నారు. అన్ని సమయాలలో అన్ని చోట్ల ప్రజలందరూ ఈ లక్షణాలను కలిగియుండటాన్ని బట్టి -అవి స్వాభావిక మైనవనీ, మానవాళి రూపకల్పనలో దేవుడే వాటిని ఉంచాడనీ మనం చెప్ప వచ్చు.* **సంగ్రహణ ముగించబడింది.**

మన తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు, మన స్నేహితుడు మరియు మన సహకారియైన పరిశుద్ధాత్ముడు దేవుడు సృజించిన మార్గం కోసం సంతృప్తిని పొందుటకు యేసుక్రీస్తు ద్వారా ప్రతి మానవునికి సహాయం చేయటానికి ఇష్టపడుచున్నారు (మత్తయి 6:25-34; 1 కొరింథీ. 8:6; 2 కొరింథీ. 13:14). అయినా, వారు ఇష్టపూర్వక పాపులతో సహవాసం చేయరు (హెబ్రీ. 10:26). వారు "నీతిమంతులుగా తీర్చబడిన పాపులతో" సహవసిస్తారు. వారు క్రైస్తవులకు సహాయం చేస్తారు కాని దేవుని రాజ్యం మరియు ఆయన నీతి కొరకు మనం తప్పక వెదకి, తట్టి, అడగాలి. క్రైస్తవులు దేవుని నీతికి దాసులై యున్నారు (రోమా 6:18). క్రింద ఉన్న లేఖనాలు మన వాక్య భాగానికి ఎలా సంబంధించి ఆలోచనను ముందుకు తీసుకువెళ్తున్నాయో దయచేసి గమనించండి:

> *అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.*
>
> *మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా?*
>
> *మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును.*
>
> *కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది.* *మత్తయి 7:7-12.*

7-11 వరకు ఉన్న వచనాలలో యేసు చేసిన ప్రకటన మన యోగ్యకరమైన లక్ష్యాలలో దేనికైనను సరే అన్వయింపబడగలదు అని మనం గుర్తిస్తున్నాము. వాస్తవానికి, లూకా అతడు వ్రాసిన సువార్తలో వలెనె ఈ గొప్ప ప్రసంగములో యేసు ముందుగానే చెప్పిన జీవిత సూత్రాలతో తయారుచేయబడగలుగు అన్వయింపులు చాలానే ఉన్నాయి. అయిననూ, ఇతర ప్రజలతో ఉండే సాంఘిక అంగీకరణ కొర్కైన మన స్వాభావిక అవసరతలకు యేసు ఈ లేఖన భాగాన్ని అన్వయించినట్లుగా కనబడుతుంది. ఈ పూనుకోవడం అనేది పన్నెండవ వచనం ఆధారంగా చెప్పబడింది. ప్రజలందరూ సాంఘిక అంగీకరణ కొర్కైన ఒక బలమైన అవసరతతో జన్మించారు. క్రొత్తగా జన్మించిన ఒక శిశువును పరిశీలించండి మరియు కుటుంబంలో అంగీకారం కొరకు వారెలా వెదకుతూ, తట్టుచూ మరియు అడుగుతూ ఉంటారో పరిశీలించండి.

ఆ అమాయకపు తియ్యటి నవ్వులు అనేవి ఇతరులను కట్టిపడేయటానికి శిశువు యొక్క సాధనాలలో ఒక సాధనము. వారు కొంత ఎదిగిన తర్వాత సాధించుట కొర్కైన అవసరతను మరియు సాంఘిక అంగీకరణ పొందుటకును సంతృప్తి పరచబడుటకై వారు అన్ని రకాల యుక్తులను చేస్తారు. ఎప్పుడైతే తమ తల్లిదండ్రులు మరియు ఇతర కుటుంబ సభ్యులు వారు సాధించిన వాటిని అంగీకరించి ప్రశంసిస్తారో, అప్పుడు మహిమ కొర్కైన వారి అవసరత కొరకు వారు సంతృప్తిని పొందుతారు. మహిమ అనేది అంతరంగ పురుషునికి సంబంధించిన చాలా బలమైన ఒక అక్కర, అంతరంగ పురుషుడు అంటే నిత్యము జీవించే భాగము. భౌతిక మరియు ఉద్రేక భద్రత కొర్కైన బిడ్డ అవసరతలు గనుక తగినట్లుగా సంతృప్తి పరచబడినట్లయితే, అతడు లేక ఆమె బిడ్డగా ఉండటం జరుగుతుంది. కనుక వారి జీవితం సజావుగా సాగుతుంది. వారి నేర్చుకొను అనుభవాలు అనేవి పెద్దరికంలో ఉన్నప్పుడు వారి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరుస్తాయి.

మానవుడు ఒక సాంఘిక జీవి. కొన్ని సార్లు మనం చేస్తున్నట్లుగా మనం జీవించక పోయిననూ, ఇతర జీవుల అంగీకరణను మనం కోరుకుంటాము. పిల్లలు, తమకు తాముగా పరిశుద్ధులైయున్నారు. వారు బంగారమైయున్నారు, అంటే తమ స్వాభావిక అవసరతల కొర్కైన సంతృప్తిని

పొందుటకు వారు కొనసాగించే ప్రయత్నాలలో తమకు సహాయపడే తల్లిదండ్రుల కొరకు గొప్ప నిధులైయున్నారు. అయితే పిల్లల కొరకు మంచి ఉదాహరణలను చూపించటం వలన వారు స్తబ్ధతగా (ఎదిరించలేని) నేర్చుకునే సంవత్సరాలలో సరిగా వారిని క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరత ప్రత్యేకంగా తల్లిదండ్రులకున్నది. కౌమారపు దశ గల సంవత్సరాలు అనేవి ఆరోగ్యకరమైన క్రైస్తవ గృహము యొక్క లాభాన్ని పొందని యౌవనస్థుల కొరకు చాలా కష్టతరమైన కాలంగా ఉండగలదు.

పరిపక్వత చెందుచున్న యౌవనస్థుల కొరకు మన వాక్య భాగంలో యేసు తన హెచ్చరికలను నిర్దేశిస్తున్నాడు. యేసు చెప్పిన కుక్కల పోలిక వంటి సాంఘిక అంగీకరణను సంపాదించే నిమిత్తం చాలా మంది యౌవన సంవత్సరాలలోనే తమ పరిశుద్ధతను పోగొట్టుకొనుచున్నారు. వారు తమ ముత్యములను పందుల యెదుట వేయడానికి ప్రయత్నిస్తున్నారు. న్యూనతా భావాలతో బాధపడేవారు పరిశుద్ధతను మరియు దేవుని రాజ్యాన్ని అభినందించని తమ తోటివారికి సులభంగా ఎరగా మారతారు. మన తర్వాత పాఠం ప్రత్యేకంగా అలాంటి వారి కోసమే సిద్ధపరచబడింది, కనుక సాతాను లోక సమాజం అభివృద్ధిపరచిన "కౌమారపు ఉచ్చు"ను వారు తప్పించు కోగలరు.

మత్తయి 7:6లో ఉన్న లేఖనాన్ని మనం పరిశీలించటం కొనసాగిద్దాం. అయితే ఈ వాక్య భాగానికి ముందు మరియు తర్వాత యేసు ఏం బోధించాడో ఆ వెలుగులో పరిశీలనను కొనసాగిద్దాం. క్రైస్తవులు, అలాగే చిన్న బిడ్డలు విడచిపెట్టవలసినది కొంత ఉంటుందని దయచేసి గమనించండి. ప్రజలు ఎన్నడూ వారు కలిగియుండని దానిని పోగొట్టుకోలేరు. మనం దేవుని కుమారులమైయున్నాము. మనం కొంత పరిశుద్ధతను కలిగియున్నాము. మనకు ముత్యములున్నాయి. నిజమైన కుక్కలు మరియు నిజమైన పందులు పెంట కంటె పైగా ఉన్న విలువైన ఐశ్వర్యములను ఎలా అభినందించలేవో, అలాగే జీవ నియమము ప్రకారం అభివృద్ధి కాని ప్రజలు ఆత్మీయ సంగతులను మరియు పరిశుద్ధమైన సంగతులను అభినందించరని మనం తప్పక గుర్తించాలి (ఎఫెసీ. 4:17-19). వారు నేరం చేయాలని కోరుకున్నారని గాని ఇతరులను బాధపరచాలని కోరుకున్నారని గాని చెప్పడం కాదు. వారికి యేసు ఎవరో తెలియదు (మత్తయి 7:23). వారు తమ స్వాభావిక అవసరతల సంతృప్తిని సాతాను యొక్క అంధకార రాజ్యంలో వెదుకుతున్నారు. ఆత్మీయంగా మృతి చెందునట్లు పాపం ఏలే వాతావరణమున్న చోట వారు జీవిస్తారు. డబ్బు వారి భద్రతా మూలము. వారు నాశనం కొరకు సిద్ధపరచబడిన "ఉగ్రతా పాత్ర ఘటములు"గా గుర్తించ బడినవారై నిబంధనను అతిక్రమించేవారైవున్నారు. క్రైస్తవులు అట్టివారి కొరకు ఉప్పు మరియు వెలుగుగా ఉండాలనేది యేసు యొక్క గురి.

అయిననూ, మనం యేసు చేసిన గొప్ప హెచ్చరికను మర్చిపోకూడదు. క్రైస్తవులు సాంఘిక అంగీకరణను కోరతారని ఆయనకు తెలుసు. ఒకవేళ మన అభినందనను మరియు పరిశుద్ధత గల స్థాయిని మనం వదిలిపెడితే దేవుని రాజ్యము మరియు ఆయన నీతిని అభినందించని ప్రజలతో మనం సాంఘిక అంగీకారాన్ని నిర్వర్తించలేమనేది ఆయన హెచ్చరిక. మనం ఒకవేళ దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని వదిలిపెట్టాలని కోరుకుంటే, మనం వాటి కంటే ఎక్కువ వారమై యున్నామా? కుక్కలు ఖరీదైన వస్త్రాలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఒక మూటడు వస్త్రాలను సహితం నమిలేస్తాయి. పంది, ముత్యాల హారాన్ని మట్టిలో త్రొక్కుతూ వ్యర్థమైన దానిని తినడం కోసం చూస్తుంది. అదే రీతిగా క్రైస్తవులు తమ క్రైస్తవ వ్యక్తిత్వం యొక్క పరిశుద్ధతను శరీరానుసారమైన మనస్సు గల ప్రజలకు ఇచ్చినప్పుడు- మనం ఏమి ఆశించవచ్చో యేసు చెప్పాడు. వారు జీవితం యొక్క పవిత్ర సంగతులను మరియు దేవుని రాజ్యాన్ని అభినందించరు. వాస్తవానికి, వారు తమ పాపపు స్వభావమును ప్రదర్శిస్తారు గనుక వారు వాటికి అపఖ్యాతి కలుగజేసి వాటిని నిర్మూలిస్తారు (యోహాను 3:19-21).

క్రైస్తవులమైన మనం మన సామాజిక అవసరతల సంతృప్తి కోసం శరీరానుసారమైన మనస్సుగల ప్రజలతో సహవాసం చేయటానికి ప్రయత్నించినప్పుడు, అది పొందబడదు. సంతృప్తి అనేది కేవలం ప్రాథమిక సంబంధాలలో మాత్రమే కనుగొనబడుతుంది. క్రైస్తవులు లోకంలో ఉన్న ప్రజలతో రెండో రకపు సంబంధాలను తప్పక కలిగియుండాలి. అంటే ప్రాముఖ్యం కాని సంబంధాలు. క్రైస్తవులు లోకంలో ఉన్న ప్రజలతో ఇట్టి సంబంధాలు తప్పక కలిగియుండాలి ఎందుకంటే ఇది మన భౌతిక చిరునామాయై వుంది (1 కొరింథీ. 5:10). అయిననూ, ఈ ప్రాముఖ్యం కాని సంబంధాలు ప్రజల సాంఘిక అవసరతల సంతృప్తిని అనుగ్రహించవు.

పౌలు మరియు ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులు ఆనందించింది ప్రాథమిక సంబంధంతో ఉన్న సహవాసమే. వారు సువార్తను పంచుకోవడంలో భాగస్వాములు, అంటే వారికి ఒకే విధమైన లక్ష్యాలున్నాయి. వారికి మరియు ఇతరులకు తమ లక్ష్యాలు అనుగ్రహించే ఆశీర్వాదాలయందు వారికి ఒకే విధమైన నిరీక్షణ ఉంది. వారు తమ లక్ష్యాలను చేరుటకు కలిసి శ్రమించారు (ఫిలిప్పీ. 1:3-8, 29, 30). మహిమ, ఘనత మరియు అక్షయత యొక్క ఉన్నతమైన అవసరతల సంతృప్తి కొరకు నమ్మకస్థులైన క్రైస్తవులు ఆత్మీయ లక్ష్యాలను కలిగియున్నారు (మత్తయి 6:25; రోమా 2:7). నమ్మకస్థులు కాని క్రైస్తవులైన పరిపక్వత గల ప్రజలు తమ అవసరతల సంతృప్తిని భౌతిక లోకంలో తప్పక వెదకాలి; కాబట్టి, క్రైస్తవులు మరియు ఇతర ప్రజలు ప్రాథమిక సంబంధాలను ఎన్నటికీ ఆనందించలేరు. లోకంలో ఉన్న ప్రజలు ఒకరితో ఒకరు ప్రాథమిక సంబంధాన్ని కలిగియుండగలరు, ఎందుకంటే వారు ఒకే విధమైన లక్ష్యాలను కలిగియున్నారు.

సాంఘిక అంగీకారమనేది సాధ్యం కాదని క్రైస్తవులు తప్పక అర్థం చేసుకోవాలి. కాని ఒకవేళ క్రైస్తవులు సాంఘిక అంగీకారం కొరకు పట్టుదలగా వెదుకుతూ ఉన్నట్లయితే ఏం జరుగుతుంది? శరీరానుసారమైన వ్యక్తికి మన ఆస్తిలో ఉన్న పరిశుద్ధ ముత్యాలను తెలుసుకుని అభినందించడం

సాధ్యం కాదు, గనుక వారు తమ ప్రస్తుత పరిస్థితిని వదిలిపెట్టరు. ఎవరైతే కొంత "వదిలిపెట్టగలరో" వారే క్రైస్తవులు. వారు తమ రాజ్యపు ప్రమాణాలను వదిలిపెట్టి నీచ స్థితిలో ఉన్న వారియొద్దకు క్రిందికి దిగి వెళ్లగలరు అందుచేత రెండు వర్గాలు సాంఘిక అంగీకరణను కలిగి యుండగలరు. మనం మన గురిని పొందియున్నట్లుగా చాలా తక్కువ సమయమే కనబడుతుంది. కాని, అది ఏ మాత్రం పనిచేయదు ఎందుకంటే నీచ స్థితి గలవారి కోసం రాజ్యపు సంగతులను మనం వదిలివేసిన తర్వాత మనం పరిశుద్ధత స్థాయిని కోల్పోయామని మనం కను గొంటాము.

మనం ఎంతో కాలం గొప్ప వెలగల ముత్యాన్ని కలిగియుండము (మత్తయి 13:44-46). మనం సాంఘికంగా ఎవరితోనైతే కలిసియుండాలని కోరుకున్నామో వారి చేత మనం మోసగించబడ్డామని భావిస్తాం. మనం దోచుకోబడినట్లుగా భావిస్తాం. ఇతర వ్యక్తుల దృక్పథం నుండి సాంఘికంగా మనలో వారు ఆసక్తిని ఏ మాత్రం కలిగియుండనట్లుగా అలాంటి వ్యక్తులమైయుంటాము. మనం త్రొక్కబడి చీల్చి వేయబడతాం. మనలో ఉన్న పరిశుద్ధతను, దేవుని రాజ్యాన్ని అన్నిటిని మనం కోల్పోతాము. మనం దేనికోసం అంతయు వదిలిపెట్టాం? మనమందరం పొందేది ఒక విరిగిన హృదయం మరియు నలిగిన ఆత్మ. ప్రతిఫలం ఇంకా విధ్వంసకరంగా కూడా ఉంటుంది, ఎందుకంటే మనం అపరాధ మనస్సాక్షిని కలిగి యుంటాము. మనం త్వరగా పశ్చాత్తాపపడకపోతే మన అపరాధ భావం మనల్ని సాతాను రాజ్యంలోనికి లోతుగా త్రోసివేయవచ్చు.

అపొస్తలుడైన పేతురు తన రెండో పత్రికను వ్రాసినప్పుడు పైన చెప్పబడిన సందర్భం తన మనస్సులో ఉండియుండవచ్చు (2 పేతురు 2:20-22). వివాహం కొరకు భాగస్వామిని పొందే నిమిత్తం ఒక క్రైస్తవుడు తన పరిశుద్ధతను మరియు రాజ్యమును వదిలివేసినట్లయితే, వారు తరచూ ప్రభువు నొద్దకు తిరిగిరారు. వారు అవిశ్వాసితో జోడి చేయబడ్డారని వారు త్వరగా గుర్తిస్తారు. ఇది జరిగినప్పుడు చాలా మంది క్రైస్తవులు తమ పరిశుద్ధతను మరియు దేవునిరాజ్యం యొక్క ముత్యములను తిరిగి బాగుచేసుకోరని చరిత్రను తెలియజేయనివ్వండి.

క్రైస్తవులమైన మనం మన శత్రువులను ప్రేమిస్తాము (ప్రేమ కొరకు గ్రీకు పదం ఈ సందర్భంలో ఫిలియో కాదు, అగాపే). తప్పిపోయినవారు దేవుని యొద్దకు తిరిగి వచ్చుటకు మార్గాన్ని కనుగొనేలా మనం సహాయపడటానికి ఇష్టపడతాము. క్రిందికి అణగద్రొక్కబడిన వారికి సహాయం చేయాలని మనం కోరుకుంటాము, కాని ఒక శరీరానుసారమైన స్థాయిలో ఎవరితోను సాంఘికమైన పొత్తును మనం కలిగి యుండలేము. మన ప్రమాణములను తగ్గించుకొనుటకు తిరస్కరించటం చేత వారు ఆ స్థాయి నుండి బయటపడేలా మనం సహాయం చేయగలము. ఒక సాంఘిక పొత్తు సాధ్యమవ్వటానికి ముందు వారు దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని తప్పక స్వీకరించాలి. కొంత మంది ప్రజలు ఎన్నటికిని బయటపడలేరు. సాతాను రాజ్యంలో ఉన్న పాత నివాసాల యొద్దకు క్రైస్తవులు ఎన్నడూ, ఎప్పుడూ తిరిగి వెళ్లరాదు.

అపొస్తలుడైన పౌలు ఇదే విధమైన ఆలోచనా సరళిపై ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాడు:

> *మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవము గల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు.*
>
> *-నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలైయుందురు. -కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. -మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.* *2 కొరింథీ. 6:14-18.*

## చర్చకోసం ప్రశ్నలు

1. వాక్య భాగంలో యేసు గుర్తించిన పాపం ఏమిటి?
2. ఆదామునందు మానవాళి పొందిన తెలివి సామర్థ్యత మరియు ఎన్నుకొనుట కున్న మన స్వేచ్ఛ దేవుని నుండి జ్ఞానాన్ని ఎందుకు కోరుచున్నామో వివరించండి.
3. వాక్య భాగంలో ఉన్న సూత్రాన్ని తప్పిపోయిన కుమారుని ఉపమానం ఎలా ఉదహరిస్తుంది?
4. మన వాక్య భాగం గనుక ముందటి లేఖనానికి సంబంధించినట్లయితే, మిశ్రిత భావాలను గ్రహించాల్సిన అవసరం ఏమిటి?
5. లోక రాజ్యంలో ఉన్న ఒక పరిపక్వత గల వ్యక్తితో క్రైస్తవుడు వెదికే సహవాసాన్ని గూర్చి యేసు మాట్లాడుతున్నాడని మనమెందుకు నమ్మవచ్చు?
6. కుక్కలు మరియు పందులను గూర్చి యేసు ఉపయోగించిన సందర్భం ఎలా గ్రహించబడాలి?
7. క్రీస్తుకు వెలుపల ఉన్న పరిపక్వత గల ప్రజల స్థితికి క్లుప్తీకరించు కొన్ని మాటలను వ్రాయండి.
8. నీవు కేవలం లోకంలో వివరించిన వాతావరణానికి ఒక క్రైస్తవుడు ఎందుకు తిరిగి రావాలో వివరించండి.
9. దేవుడు తన ప్రజలు మరియు ఇతరుల మధ్య ఉన్న హద్దును ఎలా స్పష్టం చేశాడు?
10. తమ వాతావరణంలో వెదకుటకు, తట్టుటకు మరియు అడగటానికి ప్రజలందరిని ప్రేరేపించేది ఏమిటి?

11. చిన్న పిల్లలు ఈ ప్రేరణను ఎలా ఉదహరిస్తారు?
12. వదిలివేయుటకు కొంత కలిగిన ప్రజలు ఎవరు?
13. ఒక క్రైస్తవునితో శరీరానుసారమైన మనస్సు గల వ్యక్తి ప్రాథమిక సంబంధాన్ని కలిగియుండలేడనే దానికి ప్రాముఖ్యమైన కారణాన్ని వివరించండి.
14. లోక రాజ్యంలో ఆదామునందు ఉన్న వ్యక్తితో ఒక ప్రాథమిక సంబంధాన్ని సంపాదించటానికి వెదికిన తర్వాత ఉండే ఒక క్రైస్తవుని పరిస్థితిని వివరించండి.
15. ఒకవేళ వారు వెదకిన ప్రాథమిక సంబంధం వివాహం గనుక అయితే, భూమి మీద ఒక సంతోషకర గృహంగాను మరియు ఆ తర్వాత పరలోకంలో సంతోషకర గృహంగాను ఉండేలా ఇది చేస్తుందా?